నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 5-1-2024 పేజీలు8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## సాగర పరిశ్రమతో మత్స్యకారుల
# జీవితాల్లో వెలుగులు

మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు
39 మంది మత్స్యకారులకు
రూ.23.50 లక్షల రుణాల మంజూరు
70 మంది మత్స్యకారులకు యూనిట్ల పంపిణీ
కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్



**విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఃసాగర పరిక్రమ కార్యక్రమంతో మత్స్యకార సోదరులకు తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు రానున్నాయని, మరింత ఆర్థిక భరోసా లభించనుందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా పేర్కొన్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన 10వ సాగర పరిక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్, రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి 10వ సాగర పరిక్రమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, అందులో మత్స్యకారుల కోసం అనేక కార్యక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. అందులో సాగర పరిక్రమ కార్యక్రమం ఒకటని, పదో విడత కార్యక్రమాన్ని విశాఖలో నిర్వహించు కుంటున్నట్లు చెప్పారు. మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, అందులో భాగంగా 2019లో మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సాగర పరిక్రమ ద్వారా కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేస్తున్న కార్యక్రమాలను వివరించడం, వాటిని వినియోగించుకునేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. పర్యటనలో భాగంగా తీరప్రాంతాల్లోని బాగా పనిచేసే ఫార్మసికల్, ఫిష్ ఫీడ్ అసోసియేషన్, ఎక్స్పోర్ట్ అసోసియేషన్, ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, నేచురల్ అసోసియేషన్ల వద్దకు స్వయంగా వెళ్లి వాళ్ళ కష్టాలు తెలుసుకున్నానని, వాటికి పరిష్కార మార్గాలు కనుక్కొని వెంటనే మిగతా 2లో



# విశాఖ 'చెత్త' మయం!

## విశాఖ 'చెత్త' మయం!- నిల్వలతో నిండిన రోడ్లు
## వెదజల్లుతున్న దుర్వాసన- విజృంభిస్తున్న దోమలు



(మేజర్‌న్యూస్-విశాఖపట్నం) విశాఖ నగరం చెత్తమయంగా మారిపోయింది. అవును నిజమే మరి. పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లి పోవడంలో ఇళ్ల వద్ద, రోడ్లపైనా ఎక్కడ చూసినా చెత్తకుప్పలే. తమ డిమాండ్లు గెరవేర్చేంతవరకు విధుల్లోకి రాలేమని 5130 మంది కార్మికులు భీష్మించుకుకూర్చున్నారు. క్లాప్ (క్లీన్ ఏపీ) వాహనాలు నిలిచిపోయాయి. ఫలితంగా రోడ్లన్నీ చెత్తకుప్పలతో దుర్గంధభరితంగా మారాయి. పలు ముఖ్య కూడళ్లలో కుక్కలు, పందులు విజృంభిసు‌న్నాయి. మరోపక్క దోమలు విజృంభనతో ఎక్కడ చూసినా జ్వరపీడితులే. ఈ సమ్మె కారణంగా పారిశుధ్యం మెరుగుపరచడంలో మాత్రం జీవీఎంసీ చేతులెత్తేసింది. పర్మినెంట్ వర్కర్లతో పనులు చేయిస్తున్నప్పటికీ.. ఆశించిన స్థాయిలో వర్కర్లు లేకపోవడంతో.. ఫలితం కనిపించడం లేదు. కొంతమంది దినసరి కూలీలను పనిలోకి దింపినప్పటికీ.. పారిశుధ్య మెరుగుమాత్రం మిగతా 2లో

### సమ్మె కాలంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు జీవీఎంసి కి సహకరించండి

కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ.



**విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జరుగు తున్న పారిశుధ్య కార్మికుల సమ్మెకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఫలించకపోవడంతో వారు సమ్మె లో కొనసాగుతున్నం దున, పారిశుద్ధ్య నిర్వహణలో కలుగుతున్న అంతరాయానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను మిగతా 2లో

# నేడు నగరంలో భువనేశ్వరి పర్యటన

## నిజం గెలవాలి కార్యక్రమానికి రాక-మృతి చెందిన టీడీపీ కుటుంబాల పరామర్శ
## -ప్రజలకు అండగా ఉండేది టీడీపీ మాత్రమే-విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్



**విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్ :** ప్రజలకు నిరంతరం అండగా ఉండే పార్టీ టీడీపీ ఒక్కటేనని ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా మాట్లాడుతూ శుక్రవారం టిడిపి అధినేత చంద్రబాబు సతిమణి నారా భువనేశ్వరి విశాఖ లో పర్యటిస్తున్నారన్నారు. నిజం గెలవాలిలో భాగంగా అక్రమ కేసులో చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో మనస్తాపంతో మృతి చెందిన టిడిపి కుటుంబాలను పరామర్శిస్తారు అని చెప్పారు. వారి కుటుంబానికి అండగా టిడిపి నిలుస్తుందని భరోసానిస్తారన్నారు. టిడిపిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ కూడా అండగా ఉంటుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ సైతం చంద్రబాబు అరెస్ట్ పై గళం విప్పారని, రాష్ట్రంలో ఇప్పుడున్న వైసిపి ఎమ్మెల్యే లు ప్రజలను ఎదుర్కోలేక, పార్టీ మారుతున్నారన్నారు. భవిష్యత్తులో ఇంకా మారుతారని, వైసీపీ తీరు దయనీయ స్థితిలో ఉందని వ్యాఖ్యానించారు. వైసీపీ పై ప్రజా వ్యతిరేకత భారీగా ఉందని, చెల్లిని బయటకు నెట్టేశారు...తల్లి ని వ్యవస్థాపక అధ్యక్షురాలి పదవి నుండి తొలగించారు...ఆయన కుటుంబం కోసం మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని వ్యాఖ్యానించారు. శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ శుక్రవారం నారా భువనేశ్వరి 33 వ డివిజన్ 41 వ డివిజన్‌లో మిగతా 2లో

# జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా నిర్వహించాలి



**పార్వతీపురం,జనవరి4,మేజర్‌న్యూస్:**జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కె ఎస్ జవహర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ లతో వివిధ అంశాలపై సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి గురువారం సమీక్షించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మందులు, పరికరాలు పూర్తి స్థాయిలో సరఫరా జరిగిందని అన్నారు. అనుభవం కలిగిన స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు ఎక్కువగా వినియోగించుకొనుటకు దృష్టి సారించాలని సూచించారు. వై యస్ ఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద వైద్య ఖర్చులు రూ.25 లక్షల వరకు పెంచడం జరిగిందని, వీటిపై అందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు వివరాలు గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్ యాప్ లోను, ఆయుష్మాన్ భారత్ కార్డు వివరాలు అయుష్మాన్ భారత్ యాప్ లోనూ నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. రీసర్వే, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని, ఉపాధి హామీ పనులపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.ఈ వీడియో మిగతా 2లో

# గడపగడపకు ద్వారా పాలనలో జవాబుదారీతనం

## -అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తింపు
## -ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస,సరుబుజ్జిలి, జనవరి4 (మేజర్‌న్యూస్): రాష్ట్రం లో ముఖ్యమంత్రిగా వైయస్ ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం సరుబుజ్జిలి మండలం రావి వలస మరియు చిన్న వెంకటాపురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.పలు గడపలకు వెళ్లి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలు, పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గడిచిన నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో అందించిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తుందన్నారు జగన్మోహన్ రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం అన్నారు.సాంకేతిక పరమైన సంక్షేమ పథకాలు అందకపోతే, గ్రామ సచివాలయం ద్వారా మిగతా 2లో

## ప్రజలకు మేలు జరగాలన్నదే
# జగన్మోహన్ రెడ్డి ధ్యేయం



**విజయనగరం బ్యూరో, జనవరి 4,మేజర్‌న్యూస్ :**ప్రజలకు మేలు జరగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతువులకు మూడు వేల రూపాయల పింఛన్ ను అందజేస్తున్నారని పేర్కొన్నారు. పెరిగిన వృద్ధాప్య పింఛన్లను ఈరోజు స్థానిక జొన్నకుడిలో 26, 27 డివిజన్లకు సంబంధించిన పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో టిపిఆర్ఓ సింహాచలం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పేద వర్గాలకు జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సహాయాన్ని ఈ సందేశం ద్వారా తెలియజేశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం మూడు వేల రూపాయలు పింఛన్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎటువంటి భేదం లేకుండా, రాజకీయాలమిగతా 2లో

# విశాఖ సిటీలో పోలీసుల బదిలీలు

## సీఐలు, ఎస్ఐలకు ఒకేసారి



**విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** పోలీస్‌శాఖలో భారీ కుదుపు. ఒకేసారి ఎస్ఐలు, సీఐల్ని బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్రంగా 34మంది ఎస్ఐలతో పాటు 20మంది సీఐలను వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్, ఐజీ హరికృష్ణ వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకునే ఈ బదిలీలు చేపట్టామని అధికారులు ఆ ఉత్వర్వుల్లో పేర్కొన్నారు. ముఖ్యంగా విశాఖ సిటీలో పని చేస్తున్న ఎస్ఐలు, సీఐల్లో ఒకే చోట మూడేళ్లు పూర్తి చేసుకున్న వారి జాబితాను ఎంపిక చేశారు. ఇటీవలే కొందర్ని బదిలీ చేయగా, గురువారం మరికొందరికి స్థాన చలనం కలిగించారు. అదే విధంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో కూడా ఎస్ఐలు, సీఐలకు బదిలీలయ్యాయి. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని, సంబంధిత అధికారులు కూడా అప్రమత్తం కావాలని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# రైల్వే భద్రత ఆడిట్ నిర్వహించిన డీఆర్ఎం

## కోరుకొండ, పెందుర్తి స్టేషన్‌లలో తనిఖీ



విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్ :వాల్తేరు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రైల్వే భద్రత ఆడిట్‌ను డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు తనిఖీ చేశారు. రైల్వే విభాగాల సీనియర్ అధికారులు, వివిధ భద్రతా నియమాలు మరియు స్టేషన్‌లో నియమించబడిన రైల్వే సిబ్బంది యొక్క యోగ్యతను తనిఖీ చేయడానికి లెవల్ క్రాసింగ్‌లలో తనిఖీ చేశారు. కోరుకొండ రైల్వే స్టేషన్‌లోని మిగతా 2లో

## మంత్రి గుడివాడ ఇంట్లో
# వై.వి.సుబ్బారెడ్డికి అల్పాహార విందు



**విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్ :** వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం అల్పాహార విందుకు తన ఇంటికి ఆహ్వానించారు. మంత్రి ఆహ్వానం మేరకు సుబ్బారెడ్డి మిందిలోని అమర్నాథ్ క్యాంప్ కార్యాలయానికి వచ్చి అల్పాహారం తీసుకున్నారు. అమర్నాథ్ కుటుంబ సభ్యులతో సుబ్బారెడ్డి కొంతసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ మిగతా 2లో

# సమన్వయకర్త ... సమన్వయ పరిచేనా ?

## -వైసిపి నాయకులు మధ్య భగ్గుమన్న విభేదాలు
## - ఉరకలేని నేత వద్దంటున్న కార్యకర్తలు నాయకులు



గాజువాక ,మేజర్ న్యూస్గాజువాక వైసిపి నూతన సమన్వయకర్త ఇటు నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచగలరా అన్న వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ స్థాయిలో ఉన్న ఆయన ఒక్కసారిగా గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించడంపై పెదవి విరుస్తున్నారు.వైసిపి నాయకులందరినీ ఒకే తాటిపైకి తీసుకొస్తారా అని అనుమానాలకు తావిస్తోంది. రానున్న ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం వైసీపీ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగలడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరి కొంతమంది నాయకులు గత రెండు రోజుల క్రితం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లా కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సమన్వయకర్తగా వ్యవహరించే అర్హత నూతన సమన్వయకర్తకు లేదని, రానున్న ఎన్నికల టికెట్ కూడా సమన్వయకర్తకు ఇవ్వరాదని గట్టిగానే హెచ్చరించారు. ఇదే తరహాలో సమన్వయకర్త వ్యవహరిస్తే తాము మూకుమ్మడి రాజీనామాలు కూడా చేస్తామని పలువురు హెచ్చరించడంతో ఆ సమావేశం నుంచి ఉత్తరాంధ్ర జిల్లా కోఆర్డినేటర్ తన నిర్ణయాన్ని చెప్పి అక్కడి నుంచి నిష్క్రమించారు. నిన్న అదే జీవీఎంసీ 70 వార్డులో కార్పొరేటర్ గా గెలిచేందుకు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు రాజీనామాలు చేసి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. గాజువాక లోని పలువురు సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నా గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా చందును నియమించడంపై పెదవులు విరుస్తున్నారు. సీనియర్ నాయకులు ఉండడం వల్ల పార్టీ మరింత గట్టిగా బలపడుతుందని పేరు తెలియని వారికి పదవులు కట్టబెట్టి ఎప్పటినుంచో పార్టీకి కష్టపడుతున్న వారికి మొండి చేయి చూపించడం నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ అధిష్టానం మిగతా 2లో

# విశాఖ 'చెత్త' మయం!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడ కనిపించడం లేదనే చెప్పాలి. కాగా, రోడ్లమీద చెత్త తీసి పక్కన వేయడం తప్పితే డంపింగ్ యార్డుకు తరలించే వ్యవస్థ మాత్రం ఉండడం లేదు. రోడ్లపై వెళ్లేటప్పుడు ముక్కు మూసుకోవాల్సి వస్తోందని సీనియర్ సిటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ముఖ్య నేతల ఇళ్ల వద్ద మాత్రం జీవీఎంసీ సిబ్బంది సమయం ప్రకారం చెత్త తీసుకు పోతున్నారని, సామాన్యుల పరిస్థితి ఏం కావాలని ప్రశ్ని స్తున్నారు. చెత్తపైనా పన్ను విధించి, నరకం చూపిస్తున్న జగన్ సర్కార్ మున్సిపాల్ కార్మికుల జీవితాలతోనూ అదుకుంటోందని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. సమాన పనికి సమాన వేతనం సమాన పనికి సమాన వేతనం ఇన్నాలని, ఆరోగ్య భృతిని పెంచాలని కార్మికులు రోజుల నుంచీ ఆందోళనకు దిగారు.

సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి మాత్రమే తమ రోదనను విన్నారని, పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, ఖర్చులతో తామం తా చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్నామని, కనీసం రూ.26వేల జీరమైనా ఇప్పించాలని డిమాండ్ చేస్తు న్నారు. వీళ్లంతా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే. వన్డే న్లోని సూయిజ్ ఫారం వద్ద ఆందోళనను ఉదృతం చేసేందుకు సిద్ధమ య్యారు. తమ నిరసనకు ఫలితం రాకపోతే ఇకపై వీధిలైట్లను స్తంభింపచేస్తానని, వీటి సరఫరా నిలిపేస్తామనికూడా కార్మికులు హెచ్చరిస్తున్నారు. పారిశుధ్య కార్మికుల పరిస్థితిపై జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావును వివరణ కోరగా 1000మంది జీవీఎంసీ ఉద్యోగులతో పాటు బయటకు నుంచి మరో 1200మందిని రప్పించి విధుల్లోకి దింపామన్నారు. సుమారు 4వేల మంది పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో నగరం అస్తవ్యస్తమైన పరిస్థితి వాస్తవ మేనని, అయినపటికీ ప్రత్యామ్నాయాలు చూపిస్తున్నామని, 447 వాహనాల్లో 2457మందితో డ్యూటీ చేయించామన్నారు.

## సమ్మె కాలంలో పారిశుధ్య పనుల నిర్వహణకు జీవీఎంసి కి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

జివిఎంసి చేస్తుందని అందుకు ప్రజలందరూ జీవీఎంసీకి సహకరించాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పత్రిక ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. =జివిఎంసి పరిధిలో గల పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె కాలంలో పారిశుధ్య పనుల నిర్వహణలో కలుగుతున్న అంతరాయానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంఘాలు స్పందిస్తూ జివిఎంసి కి సహకరిస్తున్నందుకు అందరికీ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మె కారణంగా పారిశుధ్య పనుల నిర్వహణలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఈ సమ్మె కాలంలో తాత్కాలిక డైలీ వేజ్ పద్ధతిన పారిశుధ్య నిర్వహణకు ప్రైవేట్ వర్కర్స్ ను మరియు చెత్తను తరలించడానికి ప్రత్యేకంగా తాత్కాలిక వాహనాలను జివిఎంసి ఏర్పాటు చేయుచున్నదని కమిషనర్ తెలిపారు . కావున జి.వి.ఎం.సి. పరిధిలో గల ప్రజలందరూ, తమ ఇళ్లల్లో ఉత్పత్తి అయినటువంటి తడి, పొడి చెత్తను బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై, గెడ్డలలో ఫుట్పాతులపై పడవేయకుండా మీ సమీపంలోనున్న చెత్త బిన్స్ లలో మాత్రమే వేయవలెనని తెలిపారు. మన చెత్త-మన బాధ్యత అంటూ ఈ అసౌకర్యానికి ప్రజలందరూ సహకరించ వలసిందిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## సాగర పరిశ్రమతో మత్స్యకారుల..

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తానన్నారు. మహిళ మత్స్యకారులు ఎక్కువగా వచ్చారని, వారి సమస్యలు విన్నామని, వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి అప్పలరాజు తనకు చాలా విషయాలు చెప్పారని, వాటిని తొందరగా పరిశీలించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కిసాన్ క్రెడిట్ కార్డు అనేది అంతకుముందు వ్యవసాయం వరకు ఉండేదని, ఇప్పుడు మత్స్యకారులకు కూడా పెద్ద ఎత్తున కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ప్రధానమంత్రి మత్యసంపద యోజనలో మొత్తం మీద అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువ అనుమతులు, ఎక్కువ సబ్సిడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందన్నారు. తొలుత కేంద్ర,రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రులు, శాసన మండలి సభ్యులు ఫిషింగ్ హార్బర్ లోని 11వ జెట్టీ వద్ద గల జెట్టీలను పరిశీలించారు. అనంతరం 39 మంది మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు (కేసిసి) ద్వారా రూ.23.50 లక్షల రుణాల నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఒక చేపల రవాణా వాహనం, ఐస్ బాక్సులు కలిగిన 23 ద్విచక్ర వాహనాలు, 27 ఫిష్ ఆంధ్రా యూనిట్లు, 4 లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్ యూనిట్లు, 10 ఓపెన్ సీ కేజెస్ యూనిట్లను వెరసి 70 మంది మత్స్యకారులకు సబ్సిడీపై యూనిట్లను కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర మత్స్య శాఖ మంత్రితో కలిసి పంపిణీ చేశారు. రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం పెట్టిన సాగర పరిక్రమ ఎంతో గొప్ప కార్యక్రమమని అన్నారు. దేశంలో గుజరాత్ తర్వాత రెండో అతిపెద్ద తీర ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. గుజరాత్ లో మొదలు పెట్టిన ఈ కార్యక్రమం ఇక్కడి వరకు వచ్చిందన్నారు. ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో ప్రతి జిల్లాలో కూడా ఒక హార్బర్ కట్టించుకుంటున్నటువంటి ఘనత మన ప్రభుత్వానికి లభించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో మత్స్యకారులు మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రతి ఒక్కరూ పొంది, వారు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కేంద్ర మత్స్య శాఖ జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం సాగర్ పరిక్రమ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మత్స్యకారుల అవసరాలు తీర్చుకోవాలని సూచించారు. ఆర్.బి.ఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎటువంటి పూచికత్తూ లేకుండా కే.సి.సి ద్వారా రూ.1.60 లక్షల వరకు ఋణం పొందవచ్చాన్నారు. అధిక వడ్డీలకు రుణలు పొందేవారికి ఇది ఎంతో ఉపయుక్తకరమన్నారు. కేవలం 7శాతం వడ్డీతో అందులో 4శాతం వడ్డీ ప్రభుత్వ రుణమాఫీ ఉంటుందని పేర్కొన్నారు. మత్స్యకారులకు రుణాల మంజూరులో ఎటువంటి అలసత్వం వహించరాదని ఎల్.డి.ఎం శ్రీనివాసరావుకు ఆదేశించారుఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, మత్స్య శాఖ కమిషనర్ కే. కన్నబాబు, రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్, స్థానిక కార్పొరేటర్ చెన్న జానకిరామ్, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు షేక్ లాల్ మొహమ్మద్, సహాయ సంచాలకులు ఎం. విజయక్రిష్ణ, ఎఫ్.డి.ఓ ఎం. ఆర్. ఆశాజ్యోతి, వివిధ మత్స్యకార సహకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు

## 24 వ రోజుకి చేరిన అంగన్వాడీ లు సమ్మె అమ్మోరు రూపంలో వినూత్న నిరసన



విజయనగరం కలెక్టరేట్ జనవరి4(మేజర్ న్యూస్):అంగన్వాడీ లు సమస్యలు పరిష్కారం చేయాలని,తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీని అమలు చేయాలని,గ్రాట్యుటీ చెల్లించాలని పలు డిమాండ్లతో కూడిన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ లు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 24 వ రోజుకి చేరుకుంది.సమ్మెలో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శిబిరంలో అమ్మోరు వేషధారణలతో వేప జంటలు పట్టుకొని అమ్మోరు లా ఊగుతూ జగన్మోహన్ రెడ్డి కి మంచి బుద్ధి ఇవ్వాలని,మా వేతనాలు పెంచాలని అమ్మోరును అంగన్వాడీ లు కోరినట్లు వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హేల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి పైడిరాజు,నాయకులు రాధ,ఉష,సుశీల తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేసే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చిన బెదిరింపులకు పాల్పడిన బెదిరేది లేదని మా వేతనాలు పెంచే వరకు,సమస్యలు పరిష్కారం చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు అన్నారు. అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## నేడు నగరంలో భువనేశ్వరి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పర్యటిస్తారని తెలిపారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడతాడు గుడివాడ అమర్నాథ్ అందుకే అతనికి సీటు ఇవ్వలేదన్నారు. జగన్ నమ్మిన అమర్నాథ్ కు నట్టేట ముంచాడని, మద్యపాన నిషేధం అమలు చేస్తాను అని ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉంది ఒక్క చాన్స్ అని గద్దె నెక్కి ప్రజల నెత్తి నెక్కాడన్నారు. జగన్‌కు వ్యతిరేకంగా అన్ని వర్గాలు వారు రోడ్డు పైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని చెప్పారు. ఇప్పటికే టిడిపి ప్రకటించిన ఆరు పథకాల్లో, మూడు పథకాలు వైసిపి అమలు చేద్దాం అనుకుంటున్నారని, జగన్ జైల్ కు వెళ్లినప్పుడు నడిచిన చెల్లి నేడు పోటీ వస్తుందని పార్టీ నుంచి పంపేశారని వ్యంగ్యంగా అన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి కేశవ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ద్వారా పాలనలో జవాబుదారీతనం

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవరు మల్లేశ్వరరావు పిఏసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర రావు వైస్ ఎంపీపీ శివానంద బాబు స్థానిక సర్పంచ్ లు వండాన కృష్ణారావు గజ్జన మోహన్ రావు స్థానిక నాయకులు, సురవరపు హరినారయన, గురుగుబెల్లి గణేష్,బొంగు సత్యనారాయణ తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమన్వయకర్త ... సమన్వయ పరిచేనా ?

(మొదటి పేజీ తరువాయి)

సూచనల మేరకు సమన్వయకర్తకు రేపు రాబోయే ఎన్నికల్లో టికెట్ కూడా ఖరారు చేస్తామని వై వి సుబ్బారెడ్డి తెలపడంతో గాజువాక నియోజకవర్గం లో ఉన్న నాయకులు తమ రాజీనామా చెయ్యాలో లేక పార్టీలోనే కొనసాగించాలని పార్టీలోనే కొనసాగాలని డైలమాలో ఉన్నట్టు తెలియవస్తుంది. అధిష్టానం సూచనల మేరకు నూతన సమన్వయకర్తకు నియోజకవర్గంలో ఉన్న నాయకులు అందరిని ఒకే తాటిపై తీసుకొని వచ్చి పార్టీని మరింత బలోపేతం చేసే సత్తా ఉందని మరి కొంతమంది ప్రశ్నిస్తున్నారు. రానున్న రోజులలో గాజువాక నియోజకవర్గం వైసిపి పార్టీలో వర్గ విభేదాలు మరింత ఎక్కువ పరిస్థితులు కూడా కనబడుతున్నాయి. ఈ పరిణామాలన్నీ చూస్తూ అధిష్టానం మార్పులు చేస్తుందా లేదా అదేవిధంగా కొనసాగిస్తుందని వేచి చూడవలసిందే.

## రైల్వే భద్రత ఆడిట్ నిర్వహించిన డీఆర్ఎం

(మొదటి పేజీ తరువాయి)

డివిజనల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించారు. తనిఖీలకు సంబంధించి సిబ్బందితో సంభాషించి సరైన పత్రాలను నిర్ధారించడానికి గేట్ వద్ద అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, సిగ్నల్ పాయింట్‌లు, లెవల్ క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లు మొదలైన వాటికి సంబంధించిన వివిధ భద్రతా అంశాల సమ్మతిని తనిఖీ చేయడానికి కోరుకొండ స్టేషన్ యార్డ్‌లో సేఫ్టీ ఆడిట్ కూడా నిర్వహించారు. యార్డ్ లేఅవుట్, ట్రాక్‌లు, రిలే గదికి సంబంధించిన వివిధ భద్రతా అంశాలను తనిఖీ చేశారు. అనంతరం విశాఖపట్నం-పలాస మెయిన్ లైన్‌లోని కోరుకొండ స్టేషన్ యార్డ్‌లో బ్యాటరీ గది మరియు సిగ్నల్స్ సమ్మతిని తనిఖీ చేయడానికి. భద్రతా నియమాలపై వారి అవగాహనను అంచనా వేయడానికి స్టేషన్ సిబ్బందితో ఆయన సంభాషించి భద్రతా పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సేఫ్టీ ఆడిట్ యొక్క నినాదం నిర్దేశిత ప్రదేశాలు మరియు స్టేషన్ యార్డుల వద్ద భద్రతా ప్రోటోకాల్‌లు మరియు నియమాలను శ్రద్ధగా అనుసరించడం మరియు రైల్వే కార్యకలాపాలలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం జరిగిందని తెలిపారు. అధికారుల బృందం పెందుర్తి స్టేషన్‌లో సౌకర్యాలు, ప్లాట్‌ఫారమ్‌లు, వెయిటింగ్ రూమ్‌లు, అప్రోచ్‌లు, యార్డ్ ప్లానింగ్ మొదలైన వాటి కోసం ప్రణాళికను పరిశీలించారు మరియు స్టేషన్ భవనంలో రావాల్సిన వివిధ సౌకర్యాలపై చర్చించారు.

## ప్రజలకు మేలు జరగాలన్నదే జగన్మోహన్ రెడ్డి ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

కతీతంగా ప్రభుత్వ పథకాలను నేరుగా అందించడమే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందాలంటే వేరొక పించిన్ దారుడు మరణిస్తే గాని అది సాధ్యపడేది కాదని అన్నారు. కానీ అర్హత ఉంటే నేరుగా ఇంటి వద్దకే ఒకటో తేదీ కల్లా పింఛన్లు అందిస్తున్న ఘనత దేశంలో జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న వారే నిజమైన నాయకులని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా వాలంటీర్లు పింఛన్ మొత్తాన్ని ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా వృద్ధులకు అందిస్తున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జి రెడ్డి గురుమూర్తి, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, ఎవర్ణ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ ఇంట్లో వై.వి.సుబ్బారెడ్డికి అల్పాహార విందు

(మొదటి పేజీ తరువాయి

నాయకులు గుడివాడ అప్పల రామ్మూర్తి, గుడివాడ నాగమణి, 68వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ లతీష్ సాయి అనూష, గుడివాడ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

### ప్రభుత్వానికి విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి

### సొసైటీ ఆధ్వర్యంలో జోరుగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ




(విశాఖపట్నం ,జనవరి 4)అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు జి. జనార్ధన్ రావు, అధ్యక్షులు బి. రవికాంత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఐఅండ్ పీఆర్ వెబ్సైట్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం ఉదయం ద్వారకా నగర్ లోని పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇప్పటివరకు నాలుగు విడతలుగా సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అప్లోడ్ ప్రక్రియను నిర్వహించడం జరిగిందని అన్నారు. మూడుసార్లు పబ్లిక్ లైబ్రరీలోనూ, ఒకసారి వేమన మందిరం లోను నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ సుమారు 350 మంది జర్నలిస్టులు ఉచితంగా ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని వెల్లడించారు. ఇటీవలే సొసైటీ కార్యవర్గం విశాఖలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించడం జరిగిందని చెప్పారు. కొమ్మాది ,గంభీరం, తర్లు వాడ, గొట్టిపాలెం, పెందుర్తి ప్రాంతాలలో ప్రభుత్వ భూములు వివరాలను సేకరించిందని చెప్పారు. వీటిని త్వరలోనే సర్వే నెంబర్లతో సహా జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు వెల్లడించారు. 2006 నుంచి 2022 వరకు అక్రిడేషన్ లు ఉండి ఈ ఏడాది అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సొసైటీ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు జి. జనార్ధన రావు, అధ్యక్షులు బి. రవికాంత్, కార్యదర్శి యర్రా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు బందరు శివప్రసాద్, ఎం.చిట్టి బాబు,అనురాధ, కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్,ఉపాధ్యక్షుడు కోయిలాడ పరుశురాం,ప్రత్యేక ఆహ్వానితులు యర్రా నాగేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు బీశెట్టి శ్రీనివాసరావు, పాలికి రవికుమార్, యస్. ఏ. స్వామి, జర్నలిస్టులు చందు, అభిరామ్, కోటి తదితరులు పాల్గొన్నారు

## ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రిలో " వసంత కృపా" ఆవిష్కరణ



ఆరిలోవ, జనవరి 4, మేజర్ న్యూస్ : హనుమంతు వాక లోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య ఆసుపత్రిలో గురువారం పాలకుర్తి విజన్ ఎయిడ్ సెంటర్ ఆవిష్కరించారు . యు ఎస్ఏ లోని విజన్ ఎయిడ్ , హైదరాబాద్ కు చెందిన ప్రముఖ నేత్ర వైద్యులు స్వర్గీయ డాక్టర్. కృపాసాగర్ పాలకుర్తి గౌరవార్ధం యు ఎస్ ఏ లో ఏర్పాటు చేసిన పాలకుర్తి ఫౌండేషన్ సహకారంతో ఈ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్టికల్, సెరెబ్రల్ దృష్టి లోపం సి.వి.ఐ తో బాధపడుతున్న పిల్లల జీవితాలను మెరుగుపరిచే దిశగా ఈ సెంటర్ పనిచేస్తుంది అన్నారు. విజన్ రిహాబిలిటేషన్ అధిపతి డాక్టర్ బ్యూల క్రిస్టీ మాట్లాడుతూ కార్టికల్ సెరెబ్రల్ దృష్టి లోపం సీవీ ఐ ఉన్నవారు ముందస్తు గుర్తింపుతో చికిత్స పొందటం అవసరమన్నారు. డాక్టర్. బావిక్ పాంచల్, మాట్లాడుతూ సీవీ ఐ ఉన్న పిల్లలను ప్రపంచాన్ని చూడగలిగినట్లు చేయటమే తమ లక్ష్యం అన్నారు. ప్రశాంత్ పాలకుర్తి మాట్లాడుతూ విజన్-ఎయిడ్ విస్తరిస్తూనే ఉందని సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకు వెళుతున్న బృందానికి అభినందించారు. విజన్-ఎయిడ్ వ్యవసాపకులు రామకృష్ణ రాజు, రేవతి రామకృష్ణ దృష్టి లోపం ఉన్నవారికి సేవ చేయడం లో నిమగ్నమైన ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య శాల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వర్ణ భారతి స్టేడియం పునరాభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోల్గొన్న కె కె రాజు




అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ :విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెందిన స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంను ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు రూ.16 కోట్ల 90 లక్షల స్మార్ట్ సిటీ నిధులతో పునరాభివృద్ధి పరుచుటకు గురువారం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కె కె రాజు మాట్లాడుతూ, విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని జాతీయ, అంతర్జాతీయ క్రీడలు విశాఖ నగరంలో తరచుగా జరుగుతుంటాయని అందుకు తగిన విధంగా క్రీడల పోటీలను నిర్వహించేందుకు అనుకూలమైన స్టేడియం, ఇండోర్ స్టేడియంలు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీరు ప్రశాంత్,మరియు 24 వార్డ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి విశాఖలో రంజీ ట్రోఫీ

### తలపడనున్న ఆంధ్ర - బెంగాల్ జట్లు

### విశాఖకు చేరుకున్న ఇరు జట్లు

విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ : విశాఖలోని పీఎం పాలెం డాక్టర్ వైయస్సార్ ఏసీఏ - వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు రంజీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్ర -బెంగాల్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్ర జట్టుకు జి.హనుమ విహారి, బెంగాల్ జట్టుకు మనోజ్ తివారీ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. స్థానిక స్టేడియంలో బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు బెంగాల్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆంధ్ర జట్లు ప్రాక్టీస్ చేశాయి. అదేవిధంగా గురువారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు ఆంధ్ర జట్టు, 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు బెంగాల్ జట్లు ప్రాక్టీస్ చేయనున్నాయి.

## ఇంద్రాణికి అమెరికా యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్

విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్ :వైద్య రంగంలో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న గుండుగొలను ఇంద్రాణికి సౌత్ వెస్టన్ అమెరికన్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపం సమీపంలో శ్రీ సాయి విఘ్నేష్ మెడికల్ అండ్ పాలి క్లినిక్ తో ఆమె పేదలకు వైద్య సేవలందిస్తోంది. ఈ క్లినిక్‌తో గత ఆరేళ్లుగా పేద, మధ్య తరగతి వర్గాలకు ఉచితంగా సేవలందిస్తున్నారు. ఇటీవల ఈ గౌరవ డాక్టరేట్‌ను ఇంద్రాణికి పాండిచ్చేరిలో అమెరికన్ యూనివర్శిటీ అధికారులు, జడ్జిల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి అమెరికన్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్‌ను ఇవ్వడం తన బాధ్యతను మరింత పెంచిందని భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

## అయోధ్య శ్రీరామ పూజ అక్షింతలు పంపిణీ



ఆరిలోవ, జనవరి 4, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 12వ వార్డు బూత్ 48, 52,53 ల లో అయోధ్య శ్రీరామ పూజితఅక్ష%శీ%తలు, రామ మందిర చిత్రపటాలు, అయోధ్యకు ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు కన్వీనర్ రాజా మురళీ మోహన రాజు విచ్చేసి ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు . కో కన్వీనర్ మదు పా ద సన్యాసిరావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సిహెచ్ రవికుమార్, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు తె డ్ల పు అప్పారావు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి లెంక శ్రీరామ్,11వ వార్డు అధ్యక్షులు గుం పె న వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె. రవికుమార్,12వ వార్డు అధ్యక్షులు ఎం. వి. సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు పెదిరెడ్ల పద్మ, బండి చిన్నారావు, కార్యదర్శి రెడ్డి భాస్కరరావు జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కంట్రెడ్డి సత్యనారాయణ,52. బూత్ అధ్యక్షులు లెంక మహాలక్ష్మి పాత్రుడు, స్థానిక మహిళలు,స్థానిక సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణతో ఆర్థికాభివృద్ధి : ఎస్.ఐ సూర్యనారాయణ



ఆరిలోవ, జనవరి 4, మేజర్ న్యూస్ :నైపుణ్య శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాదించవొచ్చని ఆరిలోవ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సి, హెచ్. సూర్య నారాయణ అన్నారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ దరి ఉరివి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరుగుతున్న టైలరింగ్ శిక్షణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై యు. వి. సి. టి సంస్థ మహిళలకు ఉచితంగా టైలరింగ్ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ . ఎస్సై సి. హెచ్. నాయుడు,ఉరివి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ హరి వెంకట రమణ, ప్రోగ్రాం ఆఫీసర్ జి. సావిత్రి, స్థానిక నాయకులు బోని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 55వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె. కె రాజు

అక్కయ్యపాలెం మేజర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు లో 1కోటి 48లక్షల 35వేలు రూపాయల వ్యయంతోలి చేపట్టనున్న బీటీ రోడ్లు, డ్రైనేజీ, కాలువలు, మరియు పలు అభివృద్ధి పనులు కోసం జాషువ నగర్,వద్ద శంకుస్థాపన కార్యక్రమం 55 వార్డు కార్పొరేట్ ర్ కెవిఎన్ శశికళ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర మేయర్ శ్రీమతి హరివెంకట కుమారి , విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీ కట్టుమూరి సతీష్, . భరణి, రత్నాకర్, గంగ మహేష్, సిద్ధార్థ, ఎర్రంశెట్టి శ్రీను, వస0తల అప్పారావు,సొండి సురేష్, జామి దాస్,శివప్రసాద్, బద్రి మాధవ, ఎడ్ల శ్రీనివాస్, దివాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, అనురాధ, పద్మాప్రియ, రెడ్డి, మరియు అంబటి శైలేష్,గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్లకు దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం, మేజర్ న్యూస్ జనవరి 4: సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ) తన కింద వున్న ఇన్స్టిట్యూట్లలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగామ్లలో ప్రవేశాన్ని సులభతరం చేస్తూ ప్రవేశ పరీక్షల దరఖాస్తు తేదీలను ప్రకటించింది. ఈ పరీక్షలలో ఎస్ఈటీ-జనరల్ (సింబియాసిస్ ఎంట్రన్స్ టెస్ట్), ఎస్ఈటీ-లా, ఎస్ఎల్ఏటీ, ఎస్ఐటీఈఈఈఈ వున్నాయి. ఇవి భారతదేశంలో 76 నగరాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. ఔత్సాహిక అభ్యర్థులు ప్రతి పరీక్షలకు నమోదు చేసుకోవచ్చు. అధికారిక వెబ్సైట్ www.set- test.org ద్వారా దరఖాస్తు చేయడం ద్వారా తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని తెలిపారు.

## మెరుగైన విక్రాయాలు సాధించిన స్కోడా

విశాఖపట్నం జనవరి 4,మేజర్ న్యూస్, 2024 - స్కోడా ఆటో ఇండియా తన అమ్మకాల వేగాన్ని కొనసాగించందని, గత రెండు సంవత్సరాల్లో 1,00,000 కార్లను విక్రయించడంలో ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు ఇది భారతదేశ-కేంద్రీకృత ఉత్పత్తి వ్యూహానికి బలమైన నిదర్శనమని ఇది రెండు ప్రపంచ స్థాయి ఉత్పత్తులు- కుషాక్, స్లావియాను ప్రారంభించిందన్నారు . ఈ రెండు మోడల్లు ఈ వాల్యూమ్ లను సాధించడంలో కీలకపాత్ర పోషించాయని , ఈ మైలురాయిని చేరుకోవడానికి కంపెనీకి గతంలో ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టిందన్నారు ఈ రెండు కార్లు కుషాక్, స్లావియాల ప్రవేశం తర్వాత 2022 సంవత్సరం స్కోడా ఆటో ఇండియాకు రికార్డ్ సంవత్సరంగా నిలిచిందని 2023లో, సరఫరా సమస్యలు,సంబంధిత అడ్డంకుల వల్ల వేగం కొద్దిగా తగ్గిందని పూర్తై పునరుద్ధరణకు కృషి చేస్తున్నప్పుడు, స్కోడా జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య కాలంలో 48,755 యూనిట్ల విక్రయాలను సాధించిందన్నారు అమ్మకాల పనితీరుపై మాట్లాడుతూ, మిస్టర్ పీటర్ జనేబా, బ్రాండ్ డైరెక్టర్, స్కోడా ఆటో ఇండియా 2022 రికార్డు స్థాయి తర్వాత 2023 లో కూడా మా జోరును కొనసాగించడం మాకు చాలా ముఖ్యంగా మారిందని 2023లో మా ప్రయత్నాలు మా ఉత్పత్తి శ్రేణిలో నిరంతర మెరుగుదలల ద్వారా మా పొజిషన్ ను ఏకీకృతం చేయడం, నెట్వర్క్ విస్తృతం చేయడం మరింత సంతృప్తి చెందిన కస్టమర్ల కోసం అమ్మకాలు, అమ్మకాల తర్వాత కూడా నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించాయియన్నారు.

# ఘనంగా అనకాపల్లిలో టిట్కో గృహప్రవేశాలు

## పేదవారి సొంత ఇంటి కల నిజం చేసిన జగన్మోహన్ రెడ్డి.

### - వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి.

**అనకాపల్లి రూరల్, జనవరి 4, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పేదవారి సొంత ఇంటి కల నిజం చేసింది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. అనకాపల్లిలోని సత్యనారాయణపురంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో కలిసి సుబ్బారెడ్డి 2064 టిట్కో గృహాలను గురువారం లబ్ధిదారులకు అందజేసి వారితో గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 50 వేల మందికి టిట్కో గృహాలు మంజూరు చేశామని ఆయన తెలియజేశారు. ఒక్క అనకాపల్లి నియోజకవర్గంలోనే 20వేల కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని ఉచితంగా అందజేస్తూ ప్రజల మన్ననను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అందజేస్తున్నామని మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని సుబ్బారెడ్డి తెలియజేశారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ టిట్కో గృహాలు పేదవారికి సంక్రాంతి కానుకగా అందజేస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో టిట్కో గృహాలను ప్రభుత్వం దగ్గర నుంచి లబ్ధిదారులు కొనుక్కోవాల్సి వస్తోందని గ్రహించి, తాను అధికారంలోకి వస్తే వీటిని లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని



నిర్ణయించుకున్నారని దానిని ఇప్పుడు కచ్చితంగా అమలు చేస్తున్నారని కేవలం ఒక్క రూపాయికే గృహాలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా ఇళ్ళ రిజిస్ట్రేషన్ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని అమర్నాథ్ తెలియజేశారు. గత ప్రభుత్వ%శీ% ఎన్నికల సమయంలో హడావిడిగా ఇళ్ళు నిర్మించి ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని చూసిందని అమర్నాథ్ అన్నారు. తమ ప్రభుత్వం దీనికి భిన్నంగా కాలనీలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీలుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు. సత్యనారాయణపురం కాలనీలో త్వరలోనే పాఠశాల, వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అంతేకాకుండా సుమారు రెండున్నర కోట్ల రూపాయలు వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కూడా నిర్మించనున్నామని తెలియజేశారు. అలాగే ఏం.ఎం.ఏ.ఎల్. కాలేజ్ నుంచి బంగారు మెట్టు వరకు కేబి రోడ్డును 32 కోట్ల రూపాయల ఖర్చుతో రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. తుమ్మపాల, జగన్నాథపురం, పిసినికాడ తదితర



ప్రాంతాలలో జగనన్న ఇళ్ల కాలనీలు నిర్మిస్తున్నామని చెప్పారు. కాగా కోడూరు, మామిడిపాలెంలో 6,000 మందికి సెంటు భూమిలో ఇళ్లు నిర్మించి ఇచ్చామని మంత్రి తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఇచ్చిన హామీలలో 99.5% హామీలు అమలు చేశామని అమర్నాథ్ స్పష్టం చేశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా మద్దతుగా నిలిచి తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.అనకాపల్లి ఎంపీ బీసెట్టి సత్యవతి మాట్లాడుతూరాష్ట్రంలోని అతిపెద్ద టిట్కో కాలనీ అనకాపల్లిలో ఉండడం పట్ల తను ఎంతగానో గర్వపడుతున్నానని అన్నారు.అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఈ మేలుకు లబ్ధిదారులు ఆయన రుణం తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిట్కో చైర్మన్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఎంపిపి గొర్లి సూరిబాబు, జీవిఎంసి అనకాపల్లి జోన్ అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలు ఆందోళనకు గురి కావొద్దు

### ఏపీ ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు



**పాడేరు,జనవరి 4,మేజర్న్యూస్ :** పాడేరు నియోజకవర్గ వైసీపీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు ఎటువంటి ఆందోళనలకు ,అధైర్యాని కి,నిరాశని స్పృహలకు గురి కావొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్' 'చైర్మన్"శతక.బుల్లిబాబు పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాలను ఎవరూ అతిక్రమించకూడదని, సూచించారు. మన్యంలో 2011 నుంచి వైసీపీ పార్టీ ఆవిర్భావం నాటి నుంచి అహర్నిశలు కృషి చేశాన్నాని ,2014 మరియు 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరుపున టికెట్లు కేటాంచిన వారి గెలుపుకు నేను కీలకపాత్రపోషించాన్నాని ,ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానాన్ని నేను ఆశించినప్పటికీ పార్టీ తన నిర్ణయాన్ని ప్రకటించకుండా ,నాను కాదని మరొక్కరికి ఈ దప కూడా టికెట్ ఇవ్వడం కొంత బాధగా ఉన్నప్పటికీ కూడా తన అభిమానులు ఎటువంటి ఆందోళనకు గురి కావొద్దనీ విజ్ఞప్తి చేశారు ,పార్టీకి నష్టం చేకూరే విదంగా ఎలాంటి వ్యతిరేక నిర్ణయాలు, గాని ప్రకటనలు గాని చెయ్యవద్దని ఆయన తన అభిమానులకు సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు. తన అభిమానులకు ధైర్యం ఇవ్వడం కోసం నేడు అనగా జనవరి 5వ తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు పాడేరు మండలం సూకురుపుట్టు గ్రామంలో తన నివాసంలోనాయకులు ,కార్యకర్తలు మరియు అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు .కావునా అందుబాటులో ఉన్న వారంతా హాజరు కావాలని అభిమానులు కోరుతున్నానని అన్నారు.

# తగరంపూడిలో పెన్షన్ల పంపిణీ



అనకాపల్లి రూరల్, జనవరి 4, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామంలో 3 వేల రూపాయల పెన్షన్లను గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు, వైస్ ఎంపిపి ఐతా ఆనంద రాము కలిసి లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం జగనన్న ఎన్షన్లను 3 వేల రూపాయలకు పెంచి అందజేస్తున్నారని అన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వందకు వంద శాతం నెరవేర్చిన నాయకుడు మా జగనన్న మాత్రమేనని, ప్రజలకు ఉజ్వల భవిష్యత్ జగనన్న తోనే సాధ్యంమని అన్నారు. రాష్ట్రంలో పేదలకు ఉచిత విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు వైసీపీ తోనే సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల వరుస మరణాలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పట్టదా....?

### ఇదంతా ప్రభుత్వనిర్లక్ష్య మరణాలే-విద్యార్థిని కుటుంబనికి ఆదుకోవాలి

### గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కూడా రాధకృష్ణ

పాడేరు :జనవరి 04:మేజర్ న్యూస్ గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహల్లో చదువుతూ సరైన పోశాఖహారం అందాకా రక్తహీనంతతో, వివిధ అనారోగ్య కారణాలకు గురై అర్ధన్తరంగా ప్రాణాలు కోల్పోతున్న గిరిజన విద్యార్థుల వరుస మరణాలు ఈ ప్రభుత్వనికి గాని, జిల్లా అధికారులకు గాని, రాజకీయ నాయకులకుగాని పట్టదా...? అని గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కూడా రాదా కృష్ణ ప్రశ్నించారు. గురువారం పాడేరు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరా%ూ% సిఇసి గ్రూప్ చదువుతున్న మోహిని ఉన్నటుండి అనారోగ్యానికి గురై కె జి హెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఇ విషయం తెలుసుకొన్న అయన.. పైన తెలిపిన విదంగా స్పందించారు. ఈ సందర్భంగా అయన స్థానిక విలేకరుల కు చార వాణి లో మాట్లాడుతూ... గిరిజన ఆశ్రమ వసతి గృహల్లో సరైన మెనూ అమలు కావడం లేదని, పోశాఖహారం అందాకా బాలికలు రక్తహీనంతకు గురై, వరుసగా మరణిస్తున్నారని, ఈ మరణాలన్నీ ప్రభుత్వ మరణాలేనని,ఐ టి డి ఏ అధికారులు నైతిక బాధ్యత వా హించాలని డిమాండ్ చేశారు. మరణించి బాలిక కుటుంబనికి ఎక్స్‌గ్రెసియా చెల్లించి ఆదు కోవాలని డిమాండ్ చేశారు.వసతి గృహలపై అధికారులు పర్యవేక్షణ పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. ఎందుకంటే వసతి గృహల్లో ఇతరులు ఎవ్వరు ప్రవేశానికి అనుమతి లేదని ఒక సర్క్యులర్ జారీ చెయ్యడమే ఇందుకు ప్రధానకారణమని అన్నారు. ఇదివరకు వసతి గృహల్లో ఎవ్వరైనా వెళ్లేవారు అక్కడ జరిగే అవినీతి బయట పెట్టేవ వారని, దాంతో బయపడి సక్రమంగా మెనూ అమలు చేసేవారని గుర్తు చేశారు. కావున ఎటువంటి తప్పుడు సాంకేతలు ఇస్తున్న చీకటి సర్ క్యూలర్స్ వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మరణానికి, నిర్లక్ష్యం గా వ్యాహరించిన వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వైఎస్సార్ పార్టీ కండువా కప్పి కున్న వెదురువాడ వార్డు మెంబర్



**అచ్యుతాపురం జనవరి 4 మేజర్ న్యూస్:**ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో అచ్యుతాపురం మండలం మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు మరియు వెదురువాడ పంచాయతీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుద్ధరాజు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో వెదురువాడ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నుండి వార్డు మెంబర్స్ గా వున్న కిల్లాడి శివ, పంచదార్ల కరుణాచిన్న, ఉరుకూటి తాతారావు మరియు వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడమైనది వీరికి ఎమ్మెల్యే గారు మరియు తేజ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించటమైనది గురువారం నుండి వెదురువాడ పంచాయతీ నూతన వైస్ ప్రెసిడెంట్ గా బుద్ధరాజు రాజేష్ వర్మ పదవి బాధ్యతలు స్వీకరించడమైనది ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోడవరం అభివృద్ధి హైవే మంజూరు పైనే ముడిపడి వుంది

### ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం జనవరి 4 మేజర్ న్యూస్: సబ్బవరం నుంచి తుని వరకు నేషనల్ హైవే రోడ్డు మంజూరు తోనే చోడవరం అభివృద్ధి ముడిపడి ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్పష్టం చేశారు మండలంలో కొత్తకోట లో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన నాలుగో సంవత్సరాల తొమ్మిది నెల ల కాలంలో నియోజకవర్గంలో అన్ని గ్రామాల రోడ్లు తారు రోడ్లుగా అభివృద్ధి పరిచాన న్నారు గడపగడపకు కార్యక్రమంలో భాగంగా సచివాలయనికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసేమన్నారు వీటితో ఆయా గ్రామాలలో డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు చోడవరం మండలం వెంకన్నపాలెం నుంచి రోలుగుంట మండలం వెలంకాయలపాలేం వరకు ఉన్న బి ఎన్ రోడ్డు అభివృద్ధికి 110 కోట్లు మంజూరు చేయించానని ప్రస్తుతం వీటి పనులు జోరుగా జరుగుతున్నాయని చెప్పారు . నాడు నేడు పథకంలో నియోజకవర్గం లో అన్నీ పాఠశాల భవనాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు అభివృద్ధి చేశానని వివరించారు పెన్షన్లు అమ్మబడి ఆసరా వాహన మిత్ర చేయూత ఈపీసీ నేస్తం తదితర సంక్షేమ పథకాలకు నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా తన పదవి కాలంలో 987 కోట్లు బదిలీ చేశానన్నారు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇంటింటికి కులాయిలకు 158 కోట్ల రూపాయలు విడుదల చేయంచానని రాష్ట్రంలో చోడవరం నియోజకవర్గానికి మాత్రమే జలజీవన్ మిషన్ పథకంలో అత్యధికంగా నిధుల మంజూరయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ సొంత భవనానికి 35 కోట్లు నిధులు మంజూరు చేయించి జన్నవరంలో నిర్మిస్తున్న మన్నారు నియోజకవర్గంలో వివిధ గ్రామాల ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు సిజిఎఫ్ నిధులు మంజూరు చేయించి అభివృద్ధిపరిచమని వివరించారు 170 కోట్లు నష్టాలతో తెలుగుదేశం ప్రభుత్వం అప్పగించిన చోడవరం షుగర్ ఫ్యాక్టరీని 80 కోట్లు ప్రభుత్వం గ్రాంట్ గాను , పేరుకుపోయిన పంచదార నిల్వలను ప్రభుత్వ సంస్థలకు విక్రయించడం ద్వారా మరొక 50 కోట్లు రాబట్టడం



ద్వారా ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ నష్టాలు 40 కోట్లకు తగ్గియన్నారు రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న అన్ని షుగర్ ఫ్యాక్టరీలు మూతపడగా ఒక చోడవరం మాత్రమే కొనసాగుతుందని రైతుబిడ్డగా నిరంతరం కష్టపడి ఫ్యాక్టరీని నష్టాల నుంచి బయటపడేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు చోడవరంలో డిగ్రీ కాలేజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, పాలిటెక్నిక్ కాలేజీలు మంజూరు చేయించి చోడవరాన్ని విద్యా హబ్ గా తయారు చేశానని గర్వంగా చెప్పారు . రావికమతం మండలం గర్నికం బుచ్చయ్యపేట మండలం కేపీ అగ్రహారం వద్ద 133 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లు కోమల్లపూడి వద్ద ఎస్ ఇ జెడ్ ఏర్పాటు ఇంకనూ ప్రతిపాదన దశలో ఉన్నాయన్నారు క్యాబినెట్లో తనకు స్థానం లేకపోవడం వలన సబ్బవరం నుంచి తుని వరకు నేషనల్ హైవే రోడ్డు మంజూరు చేయించలేకపోయనని ఆవేదన వ్యక్తం చేశారు ఈ రోడ్డు మంజూరైన పక్షంలో చోడవరం పట్టణీకరణంగా అభివృద్ధి చెంది విద్య వైద్యం వ్యాపార ఉపాధి రంగాలలో చోడవరం అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు వచ్చే ఎన్నికలలో చోడవరం నియోజకవర్గ ఓటర్లు ఆశీర్వదించితే కచ్చితంగా సబ్బవరం నుంచి తుని వరకు నేషనల్ హైవే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు ఇప్పటికే భారత్ మాల-2 పథకంలో ఈ రహదారికి 2వేల రెండు వందల కోట్లు అంచనా వ్యయంతో తయారుచేసిన ప్రతిపాదనలను కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘట్కారికి విజయవాడలో అందజేశారు అన్నారు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు ఈ సమావేశంలో శీలం కళ్యాణ్ గుమ్మడి సత్యదేవ తలారి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్ట్ హబ్ గా అనకాపల్లి

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



అనకాపల్లి రూరల్, జనవరి 4, మేజర్ న్యూస్: విజన్ అనకాపల్లిలో భాగంగా అనకాపల్లి ప్రాంతాన్ని టూరిస్ట్ హబ్ గా నెలకొల్పవలసి ఉందని బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. నేటి దినపత్రిక సూర్యతో ఆయన గురువారం మాట్లాడుతూ అనకాపల్లిలో నూకాంబిక (నూకాలమ్మ) దేవాలయం, మాడుగులలో మోదకొండమ్మ తల్లి దేవాలయం, ఉపమాకలో వెంకటేశ్వర స్వామి దేవాలయం, బొజ్జన్నకొండ వద్ద బౌద్ధ గుహలు వంటి వాటిని బాగా ప్రాచుర్యంలోకి తీసుకురావాల్సి ఉందన్నారు. రేవు పోలవరం వంటి సముద్ర తీర ప్రాంతాలు మంచి ఆహ్లాదకరమైన బీచ్ లు అభివృద్ధి చేయవచ్చునని, బోటింగ్ వంటి సౌకర్యాలు, రిసార్ట్ లాంటివి అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఏటికొప్పాక బొమ్మల తయారీ ప్రాంతాలను కూడా టూరిస్ట్ ప్రాంతంగా చేయవచ్చునని, కొండకర్ల ఆవ వంటి సరస్సులను, రైవాడ, పెద్దేరు వంటి రిజర్వాయర్లను టూరిస్ట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేయవలసి ఉందని తద్వారా టూరిస్ట్ హబ్ గా అనకాపల్లి నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కుటుంబ కష్టాలు తెలిసినవాడు శ్రీరాముడు సమరసతా సేవా ఫౌండేషన్




**అచ్యుతాపురం జనవరి 4మేజర్ న్యూస్..**అచ్యుతాపురం మండలంలో ఈ భూమి పై మానవునిగా ఉమ్మడి కుటుంబం లో జన్మించి కష్ట సుఖాలు ను అనుభవిం చాడు శ్రీరాముడు. కాబట్టి కుటంబ కష్టాలు శ్రీరామనికి తెలుసని "సమరసతా సేవా ఫౌండేషన్"యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. గురువారం ఉప్పవరం ధనుర్మాస మేలుకొలుపు లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసినవాడు కాబట్టే మన పూర్వీకులు ప్రతీ గ్రామంలో నూ రామాలయ నిర్మాణం చేసారు అని , అయోధ్య శ్రీ రాముని స్పర్శిత అక్షింతలు ను,ఫోటోను,కరపత్రం ను పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో ప్రతీ ఇంటికి అందే ఏర్పాటు చేసుకోవాలన్నారు. 22 వ తేదీన అసలైన దీపావళి గా జరుపుకోవాలని చూపారు.మేలుకొలుపులు తో అయోధ్య రాముని అక్షింతలు కలశాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ ధార్మిక సమితి సభ్యులు, చిన్ని రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

### గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో హెల్త్ చెకప్స్ నిర్వహించాలి

### సిపిఐ,ఏ.ఐ.ఎస్.ఎఫ్. ఏ.పి. గిరిజన ఏ.ఐ. వై.ఎఫ్. సంఘాలు డిమాండ్



పాడేరు:జనవరి 04:మేజర్ న్యూస్ :మూడు రోజుల కాలవ్యవది లో ముగ్గురు విద్యార్థులు చనిపోయారన్నా విషయం తెలిసిన మరుక్షణం గర్ల్స్ హాస్టల్ వద్ద చేరుకొని విద్యార్థులతో మాట్లాడిఏ విధంగా చనిపోయారో తెలుసుకోవడం జరిగిందని సిపిఐ పాడేరు మండల సహాయ కార్యదర్శి అమర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ పాడేరు మండల అధ్యక్షులు సంజు,ఏ.ఐ. వై. ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ తో కూడిన బృందం వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ... గత ఏడాది నుండి నేటి వరకు 40 మంది విద్యార్థుల వరకు చనిపోయారని భవిష్యత్తులో విద్యార్థి మరణాలు అరికట్టాలని అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు రూపంలో తెలియజేశామని, అలాగే అనేక రూపాల్లో ఉద్యమాలు కూడా నిర్వహించి నప్పటికి సంఘాల నాయకులపై అక్రమంగా కేసులు పెట్టడం తప్ప సమస్యలు పరిష్కారం పై ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యార్థినిల మరణాలు అరికట్టేలా హాస్టల్స్ లో హెల్త్ అసిస్టెంట్లును గతంలో మాదిరిగా నియమించాలని, తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోని భేషరత్తుగా గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో హెల్త్ చెకప్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో పౌష్టికాహారం లోపం వలన మెరుగైన మెనూ సక్రమంగా అమలు కాకపోవటం వలన రక్తహీనతతో మరియు కడుపునొప్పులతో,విష జ్వరాలతో పెద్ద ఎత్తున విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కార దిశగా అధికారులు ఆలోచన చేయడంలో అలసత్వం చూపిస్తున్నారని అన్నారు. చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వడం తప్ప భవిష్యత్తులో మరొక విద్యార్థి చనిపోకుండా ఉండే దానిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం దారుణమని అన్నారు. ఇప్పటికైనా హాస్టల్స్ లలో పౌష్టికాహారంతో కూడిన మెనూ పెట్టాలని ప్రతి పది రోజులకు హెల్త్ చెకప్స్ నిర్వహించాలని అనారోగ్యాలను గుర్తించి తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఆశ్రమాలలో విద్యార్థుల ఆరోగ్యాలపై ఆసత్వం చూపిస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

# అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు



**చోడవరం, జనవరి 4, మేజర్ న్యూస్-** రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణం లోని ప్రభుత్వం అందిస్తున్న కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం

### చోడవరంలో ధర్మశ్రీ చేతుల మీదుగా కొత్త పింఛన్ల పంపిణీ

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ధర్మ శ్రీ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయల పింఛన్ పంపిణీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. కుల మత, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. జిల్లాలోని నియోజకవర్గాలలో అత్యధికంగా చోడవరం నియోజక వర్గంలో 47 వేల మందికి పింఛన్ పంపిణీ జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రభుత్వాన్ని ఆదరించి మద్దతు తెలపాలని కోరారు. అంతకుముందు చోడవరం పట్టణంలో 22 కోట్లతో ఏర్పాటు చేసిన ఇంటింటి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కాంద్రేగుల దేవిడ్, శరగడం సిమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు డివిఆర్, బండి శ్రీను, ఓరుగంటి నెహ్రూ, చందు రాంబాబు, మల్ల శ్రీనివాసరావు, శరగడం నాగేశ్వరరావు, బైన ఈశ్వరరావు, మూడెడ్ల శంకర్రావు, ప్రభుత్వాధికారులు, కార్యదర్శులు వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

# విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ ఆధ్వర్యంలో తులసిరావు వర్ధంతి వేడుకలు



**చోడవరం, జనవరి 4, మేజర్ న్యూస్-** విశాఖ డైరీ పూర్వపు చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు ప్రథమ వర్ధంతి వేడుకలు చోడవరంలో నిర్వహించారు. చోడవరం బల్క్ కూలర్ వద్ద విశాఖ డైరీ డైరెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించారు. తులసి రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతులకు తులసిరావు అందించిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా రైతులకు వ్యవసా యంతో పాడి ద్వారా ఆర్థిక చేయూత అందించి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన తులసి రావు ఆదర్శవంతంగా నిలిచారని, ఆయన అడుగుజాడల్లో తులసి రావు తనయుడు ఆడారి ఆనంద్ కుమార్ సేవలు అందిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్ పై యాజమాన్యం సానుకూలంగా స్పందించాలి

### సుందరపు విజయ్ కుమార్

**అచ్యుతాపురం జనవరి 4 మేజర్ న్యూస్..**స్థానిక సెజ్ లో గల అభ్జిత్ కంపెనీలో కొన్ని సంవత్సరాల నుంచి పని చేసే రోజువారి కార్మికులను యాజమాన్యం కంపెనీ నష్టాలలో ఉందని నెలలో సగం రోజులు మాత్రమే విధులకు రావాలని మిగిలిన సగం రోజులు విధులకు రావద్దని షరతులు విధించింది ఎన్నో సంవత్సరాల నుంచి కంపెనీకి సేవలు అందిస్తున్న మాకు ఎలాంటి షరతులు విధించడం ఏమిటని నెల మొత్తం పనికి వస్తేనే గాని కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నామని మాకు ఎలాగైనా సరే నెల మొత్తం పనిని కల్పించాలని కాంట్రాక్టు ఉద్యోగులు కంపెనీ బయట నిరసన వ్యక్తం చేశారు ఈ విషయాన్ని కొంతమంది కార్మికులు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు వారు వెంటనే స్పందించి ఈరోజు కంపెనీ వద్దకు చేరుకొని యాజమాన్యంతో మాట్లాడి మరో మూడు నెలలు కార్మికులు అడిగినట్లుగా నెల మొత్తం పని కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు అప్పటికి కంపెనీ నష్టాలలో



నడిస్తే మా యొక్క ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ యొక్క సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని యాజమాన్యానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బయలుపూడి శ్రీరామదాసు, నియోజకవర్గ నాయకులు లాలంచందు, సీనియర్ నాయకులు పైల రామనాయుడు, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శిలు మోటూరు శ్రీవేణి, రేఖ అప్పలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పవన్ విజయ్, కోర్ కమిటీ సభ్యులు సరగడం నాగార్జున, రుత్తల శ్రీను, చోడిపల్లి సన్యాసినాయుడు, జాగారపు కేశవ, ఇతర నాయకులు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కబడ్డి ఆడుతూ అంగన్వాడీల ఆందోళన.



**డుంబ్రిగుడ జనవరి 4, మేజర్ న్యూస్--**అంగన్వాడి కార్మికులు చేపడుతున్న సమ్మె మండలంలో కొనసాగుతుంది. గురువారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద అంగన్వాడి కార్మికులు వినూత్న రీతిలో కబాడీ ఆడుతూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కే కొండమ్మ, జి పవిత్ర, కే సత్యవతి ,నిర్మల మండలంలోని అంగన్వాడీ కార్మికులు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షిరిడిసాయిబాబాఆలయంలో ప్రత్యేక పూజలు

### భక్తులకుఅన్నసమారాధన కార్యక్రమము



**గరుగుబిల్లి, జనవరి4, మేజర్‌న్యూస్:**మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ,కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా షిరిడిసాయిబాబా కువిశేష అర్చనలు అభిషేక ములు తది తర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు.అలాగే దాతలచేఅన్నదానం కార్యక్రమ మును నిర్వహించడం జరిగిం దని పేర్కొన్నారు.పూజాకార్యక్ర మాల్లో పాల్గొన్న భక్తులకు ఉచి త ప్రసాదములను అందజేయ డం జరిగిందని తెలిపారు.అదే విధంగా భక్తులకు అన్నసమా రాధన కార్యక్రమంను నిర్వహిం చారు.

## సంక్షేమపథకాల క్యాలెండర్లు పంపిణీ

### పెద్దూరులోపంపిణీచేసినవైసీపీ నాయకులుఎల్లంనాయుడు



**గరుగుబిల్లి, జనవరి4, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలకు సంబం ధించిన క్యాలెండర్ లను మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గురువారం పంపిణీ చేశారు. ఈమేరకు గ్రామపంచా యతీ ఉప సర్పంచ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర్లి ఎల్లమునాయుడు క్యాలెండ ర్లను పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా జరిగిన సమా వేశంలో ఎల్లమునాయుడు మాట్లాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీల కతీతంగా పథకాలను మంజూరు చేయ డం జరుగుతుందన్నారు.ఈమే రకు సంక్షేమ పథకాలకు సంబంధించిన క్యాలెండర్లను మాజీఉపముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ%శీ% శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి క్యాలెండర్లను పంపించడం జరిగిందన్నారు. ఈమేరకు గ్రామంలో ఈక్యా లెండర్లను పంపిణీ చేశామన్నా రు.ఈకార్యక్రమంలో మద్రాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అందరిసహకారంతో
## గ్రామాభివృద్ధికి ప్రణాళికలుతయారు

### గొట్టివలససర్పంచ్ చంద్రి నాయుడు... గ్రామపంచాయతీకార్యదర్శి భాస్కరరావువెల్లడి



**గరుగుబిల్లి,జనవరి4, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేం దుకుఅవసరమైన ప్రణాళిక లను తయారు చేయడం జరుగుతుందని మండలపరిది లోని గొట్టివలస గ్రామపంచా యతీ సర్పంచ్ బోనుచంద్రి నాయుడు అన్నారు.మండలప రిధిలోనిగొట్టివలసగ్రామపంచాయతీకి సంబంధించినగ్రామసభ గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కర రావు అధ్యక్షతన జరిగింది. ఈగ్రామసభలో సర్పంచ్ చంద్రినాయుడు మాట్లాడా రు.అందరి ఆమోదముతో గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయా రుచేయడం జరుగుతుంద నిపేర్కొన్నా రు.గ్రామ పంచాయతీలో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకుకృషిచేయనున్నామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శితిరుపతి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ లోపూర్తిస్థాయిలోపారిశుధ్యం మెరుగుపరి చేందుకు అవసరమైన చర్యలు చేపడు తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసచి వాల య సిబ్బందిగంట జనార్ధన రావు,రెడ్డి కుంతి,బొంగువర లక్ష్మి,ఉపాధిహామీ క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణత దితరులు పాల్గొన్నారు.

## నేటినుండి గాలి కుంటువ్యాధి నివారణకుటీకాలు

### వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ వెల్లడి

### ఏర్పాట్లుచేసిన పశువైద్యసిబ్బంది



**గరుగుబిల్లి,జనవరి4,మేజర్ న్యూస్:** జాతీయపశు వ్యాధి నియంత్రణ పదకంలో బాగము గా శు క్రవారంనుండి గాలి కుంటువ్యాధి టీకాల కార్యక్రమ మును ప్రారంభించ నున్నామని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు మండల పరిధిలోని ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. అదేవిధంగా గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమని అదే విధంగా వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చు న్నారు.దూడల్లో మరణాలను తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి టీకాలు ఉపయోగపడ తాయన్నారు.నాలుగు నెలలు దాటిన ప్రతి పసువుకు విధిగా గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన టీకాలు వేయిం చాల్సి ఉందన్నారు. ఈమేరకు మండలంలోని ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలో పశు వులకు టీకాలను వేయడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురే ష్ కుమార్ చెప్పారు.

## నేడు బివిపురంలో జగనన్న ఆరోగ్యసురక్ష

### ఎంపిడివోపైడితల్లివెల్లడి



**గరుగుబిల్లి,జనవరి4,మేజర్ న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష (జెఏఎస్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని బురదవెంక టాపురం గ్రామంలో నిర్వహించడం జరు గుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బురదవెంకటాపురంలో నిర్వ హించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబం ధించి ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు.ఈజగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిర ముకు ప్రత్యేక వైద్యనిపుణు లతో పాటు మండలకేంద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కయనీ కరోతుసాగర్ వర్మ,తదితర వైద్యాధికారులు హాజరుకాను న్నారని చెప్పారు.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా వైయస్ ఆర్ ఆరోగ్య శ్రీ క్రింద రూ.25 లక్షలకు కవరేజీ పెంచిన విషయాన్ని వివరించ డం జరుగుతుందని తెలిపారు.

## భవిత కేంద్రంలో
## లూయిబ్రెయిలీ జయంతి వేడుకలు

### ఐఈఆర్ పిఎస్ వీర్రాజు



గరుగుబిల్లి,జనవరి4,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం లూయి బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లూయీ బ్రెయిలీ చిత్రపటం కు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భర్ల మాలతి,ఉపా ధ్యాయులు శివకృష్ణ,గరుగు బిల్లి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ అప్పలనర సమ్మ,ఐఈఆర్ పి ఎస్ లు యర్రా వీర్రాజు,విజయలలి తలు పూలమాలలు వేసి నివా ళులర్పించారు.అనంతరం జరి గిన సమావేశంలో ఐఇఆర్ఎస్ వీర్రాజు మాట్లాడుతూ దృష్టి లోపముగల పిల్లల చదువు కోసం బ్రెయిలీలిపిని కనుగొన్నా రన్నారు.ఈసంద ర్భంగా జనవరి 4వతేదీన లూయి బ్రెయిలీ పుట్టినరోజు సంద ర్భంగా ప్రతిసంవత్సరం లూయిబ్రెయిలీడే నిర్వహించ డం జరుగుతుందన్నారు.

## కూరగాయల మార్కెట్ ను సందర్శించిన సిరమ్మ.



విజయనగరం టౌన్ జనవరి4(మేజర్ న్యూస్):విజయనగరం స్థానిక కోట వద్ద గల బొంకుల దిబ్బ మార్కెట్ లో గురువారం సందర్శించచారు.కూరగాయల వ్యాపారస్థులతో కలిసి కూరగాయలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సీ.పీ జిల్లా అధ్యక్షులు చిన్నశీను వాళ్ళ అమ్మి కూరలు అమ్మగా వచ్చిన డబ్బులను వారి చేతికి అందించారు. అనంతరం అక్కడ వ్యాపారస్థులతో మమేకమై వాళ్ళందరితో కూర్చొని టిఫిన్లు తింటూ వారి యొక్క కష్ట సుఖాలను అడిగి వారి అవసారాలను తెలుసుకున్నారు.స్థానిక వ్యాపారులంతా ఒక్క సారిగా చిన్న శ్రీను వాళ్ళఅమ్మి వచ్చింది అని ఆనందంతో సిరమ్మకు ప్రేమ, అనురాగాలు కురిపించారు .మా మార్కెట్ కి సిరమ్మ రావడం ఒక పండగ వాతావరణం నెలకొంది అని వారు అన్నారు . అనంతరం వారందరికి చీర, పసుపు, కుంకుమలు అందించారు. స్థానికులందరు సిరమ్మ మీ సేవలు మేమంతా చూస్తున్నాం. ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని దీవిస్తూ సూచనలదించారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు

### అభివృద్ధిపనులకుశంకుస్థాపన చేసినయల్లమునాయుడు



గరుగుబిల్లి,జనవరి4,మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ అభి వృద్ధికి మంజూరైన నిధులతో త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతు న్నామని మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునా యుడు అన్నారు. గడపగ డపకు మనప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా మంజూరు చేసిన నిధులతో గ్రామంలో పక్కాకాలువల నిర్మాణం పనులకు గురువారం శంకుస్థా పనచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో పక్కాకాలువల నిర్మాణంకు సంబంధించి నిధులు మంజూ రు చేయాలని గతంలో మాజీఉప ముఖ్యమంత్రి, కురుపాం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతిపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులతోపాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ మేరకు గ్రామంలోని ఆయా వీధులలో పక్కాకాలువల నిర్మాణ%శీ% నిమిత్తం గడపగ డపకు మనప్రభుత్వం కార్య క్రమంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రస్తు తం ఈకాలువల నిర్మాణం పను లకు సంబంధించి శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొ న్నారు.ఈపనులను త్వరిత గతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నా రు.

## నందివానివలసనిర్వాసితులస మస్యలుపరిష్కారానికికృషి

### అధికారుల దృష్టికితీసుకు వెళ్లినఎమ్మెల్యేపుష్పశ్రీవాణి
### ఇబ్బందులకుగురవుతున్న విషయమునుఎమ్మెల్యేదృష్టికి తీసుకువెళ్లిననిర్వాసితులు



గరుగుబిల్లి,జనవరి4,మేజర్ న్యూస్: నందివానివలస గ్రామ నిర్వాసిత ఎస్సీ కుటుంబాలకు చెందిన ఇళ్లు మరమ్మతులకు గురవడంతో ఇబ్బందులకు గురవుతున్న విషయమును మాజీ ఉపము ఖ్యమంత్రి, కురుపాం శాసనస భ్యులు పాముల పుష్పశ్రీవాణి దృష్టికి కాలనీవాసులు తీసుకువెళ్లారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మె ల్యే పుష్పశ్రీవాణి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలనిసంబంధిత అధికా రులతో ఫోన్ లోమాట్లాడారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన ఇల్లు మరమ్మతులకు గురవ డంతో తీవ్రఇబ్బందులకు గురవుతున్నారన్నారు.తోట పల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగం గా నందివానివలస ఎస్సీ కుటుంబాల వారికి శాశ్వత గృహ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టక పోవడంతో ప్రస్తుతం ఉన్నఇళ్లు పూర్తిస్థా యిలో మరమ్మత్తులకుగుర య్యాయి.ఈవిషయంను ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి దృష్టికి తీసుకు వెళ్లడంతో నందివానివలస ఎస్సీ కుటుంబాల వారి సమస్య పరిష్కారానికి చొరవ చూపా లని పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమల తను కోరారు.అనంతరం సమ స్యపరిష్కారం విషయంలో ఎస్సీ కుటుంబాలవారి తో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లా డి భరోసా ఇచ్చారు. ఎస్సీకు టుంబాల వారి సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి చొరవచూపడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా గవరపాలెం లో కనకదుర్గమ్మ అమ్మవారి అనుప మహోత్సవం

### ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాండ్రేగుల
### శ్రీరామ్ అధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు



అనకాపల్లి, మేజర్ న్యూస్:స్థానిక గవరపాలెం లోని శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి అనుప మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అలాగే కనకదుర్గమ్మ అమ్మవారి చండీయాగ మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఏబై రెండు రోజులుగా శ్రీ కనకదుర్గ అమ్మవారి కి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాండ్రేగుల శ్రీరామ్, మద్దాల శ్రీను ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం అనుపు మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం అమ్మవారి కి ప్రత్యేక పూజలు జరిపారు. అదే రోజు సాయంత్రం గంగిరావిచెట్టు ప్రాంతం నుంచి అనకాపల్లి పురవీధులలో అమ్మ వారి అనుప మహోత్సవం సాగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఎస్.డి గ్రూప్స్ ఛైర్మన్ కాండ్రేగుల శ్రీరామ్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ అనుప మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు, వివిధ దేవతా మూర్తుల నృత్య ప్రదర్శన, గిరిజన నృత్యాలు,కేరళ వాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు , భారీ నేల వేషాలతో ఈ అనుప మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కే.సుబ్బు, కే.వెంకట, బీ. వర, వి.మహేష్, ఎం.గోపి, బి.ఆది, ఎం. సుబ్బు, పి.యుగంధర్, కే.సాంబ, బి. గంగాధర్, డి.కుమార్, కే.శంకర్రావు, ఎం. నగేష్, అధికసంఖ్యలో శ్రీ గంగ పరదేశమ్మ ఆశ్రమం భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు



విజయనగరం బ్యూరో జనవరి4(మేజర్ న్యూస్):ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎస్ఆర్సీపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెప్తున్నారని 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెప్తున్నారని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారన్నారు. వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదని, జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీ మారుతున్నారని విమర్శించారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందన్నారు. దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయకపోవడం కారణంగా ప్రజలు తమకు ఓట్లు వేయరని వారు ప్రజలను భయపెడుతున్నారన్నారు.జగన్ కు ఓటమి భయం పట్టుకుందని, 2024 ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జగన్ రెడ్డిలో అధికారం కోల్పోతాము అనే భయం పట్టుకుందన్నారు. అందుకే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి మార్చుతున్నారన్నారు. ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా వైఫల్యం చెందింది. కేవలం జగన్ తన అధికారాన్ని, స్థాయిని నిలబెట్టుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నప్పటికీ పార్టీ భవిష్యత్తుపై సొంత పార్టీ వర్గీయులు సందిగ్ధంలో ఉన్నారన్నారు.వైకాపా ఎమ్మెల్యేల్లో ఓటమి భయం, ఒక్క ఛాన్స్ తో ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్ రెడ్డి ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరన్నారు. వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయంతో వారంతా ఉన్నారన్నారు. ఇప్పటికే మరో 50 మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారన్నారు. వారి మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఇందుకు కారణమని నాగార్జున అన్నారు రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం అనివార్యమన్నారు. ఆయన వస్తేనే తమ పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని ప్రజలు దృఢంగా నమ్ముతున్నారని కిమిడి నాగార్జున తెలిపారు

## 80మందికి ఉచిత వైద్య సేవలు



కొత్తవలస.**జనవరి4, మేజర్‌న్యూస్:** ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలో కొత్తవలస సచివాలయం కొత్తవలస గ్రామం లో లో డా " వై. ఎస్ ఆర్. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ లో వైద్యాధికారి డా. సీతామహాలక్ష్మి 80 మందికి తనిఖీ చేసి ఉచిత వైద్య సేవలు అందించారు . బీపీ, షుగర్, హెచ్. బి., 40 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు5గర్భిణీలను తనిఖీ చేసి, బి. కాంప్లెక్స్, ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్, కాల్షియయ్ మాత్రలు అందించారు జనరల్ 35మందికి తనిఖీలు నిర్వహించినట్లు డాక్టర్ సీతామహాలక్ష్మి తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె .పండ్లు, పాలు, గుడ్లు, రాగి మాల్ట్, పప్పు చెక్కిలు, బెల్లం, మునగాకు, దానిమ్మ పండ్లు తింటే రక్తహీనత రాకుండా ఉంటుందని తెలిపారు.జంక్ ఫుడ్స్ తినరాదని, రక్తహీనత రాకుండా ఆల్బండాజోలు మాత్రలు వేసుకోవాలనితెలిపారుఈ కార్యక్రమం లో %ఎశ్రీప్రజూ% పద్మ హెచ్ ఎస్ సూర్యదేముడు హెల్త్ అసిస్టెంట్ కృష్ణం నాయుడు . ఏఎన్ఎం జి లక్ష్మి. ఆశాలు వై జయలక్ష్మి. కే హేమలత ఎం రేవత తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



కొత్తవలస : మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా " ఇ.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ మరియు హెచ్. డి.ఎస్. చైర్మన్ శ్రీమతి నీలం శెట్టి గోపమ్మ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ఆసుపత్రి కి అవసరం అయిన అత్యవసర మందులు, ఎలక్ట్రిసిటీ, మంచినీటి సదుపాయం, చైర్స్, టేబుల్స్, వాక్సిన్ స్టోరేజ్ కి ఇన్వెర్టర్స్, బ్యాటరీస్,మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఆసుపత్రి లో డెలివెరీస్ బాగా చేసినందుకు అభినందించారు. ఓపీ, డెలివరీ గది, మందులు గది పరిశీలించారు.ఆశ దే సందర్భంగా ఆశ వర్కర్స్ తో సమావేశం అయ్యి సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. కమిటీ మెంబెర్స్ పులిబంటి రాము, గంత కూర జయకుమారి, పీహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన



**డుంబ్రిగుడ జనవరి 4, మేజర్ న్యూస్:--** ఈవీఎంలతో ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై స్థానిక తహసిల్దార్ సిహెచ్ నాగమ్మ ఆధ్వ ర్యంలో ఓటర్లకు గురువారం మండల కేంద్రంలో అవగాహన. ఈ సందర్భంగా తహాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ఓటు హక్కు చాలా విలువైనదని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కచ్చితంగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈవీఎం మిషన్లో ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలని దానిపై ప్రతి పంచాయతీ గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన పరుస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కల్పించుకుని వచ్చే ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జి హరికృష్ణ ,వీఆర్వో ఝాన్సీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంప్రేమ సమాజంలో కొణతాల పుట్టినరోజు వేడుకలు

చోడవరం, జనవరి 4 మేజర్ న్యూస్- చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు గురువారం జరిగాయి. ప్రముఖ న్యాయవాది కాండ్రేగుల దేవిడ్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలోని వృద్ధులు సమక్షంలో పుట్టినరోజు కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలతల రామకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. తనకల తాత నాయుడు, జగన్, అభిమానులు పాల్గొన్నారు

## నాటు సారాతో పట్టుబడ్డ ముగ్గురికి రిమాండ్.



**డుంబ్రిగుడ జనవరి 4, మేజర్ న్యూస్:** మండలంలోని డుంబ్రిగుడ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నాటు సారా తరలిస్తున్న ముగ్గురిని పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై ఎస్ సంతోష్ కుమార్ గురువారం స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటనలో తెలిపారు. గుంట గన్నేల పంచాయతీ లక్క గ్రామానికి చెందిన వంతల భగత్రం, కిల్లో భగవాన్, కిల్లో దోయ్ మొత్తిలను పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నాటుసారా, గంజాయిలను కలిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అధికారులు బైక్ పై



**అచ్చుతాపురం జనవరి 4 మేజర్ న్యూస్..** మండలంలో అచ్చుతాపురం జంక్షన్లో అధికారులు ఆర్వో మనఓరమ్మ, స్థానిక తహసీల్దార్ శ్రీనువాసరావు బిఎల్వోలు రెవెన్యూ సిబ్బంది.పాల్గన్నారు.అదికారిని ఆర్వో మనోరమ్మ, తహాసీల్దార్ శ్రీనువాసరావు మాట్లాడుతూ విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని బైక్ పై తిరుగుతూ ఓటు నమోదు చేసుకోవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## స్థానికేతరులని నియమిస్తే పదవులకు రాజీనామా

### వై ప్రజాప్రతినిధులు, నాయకుల హెచ్చరిక

**డుంబ్రిగుడ జనవరి 4, మేజర్ న్యూస్:-** అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానికేతరులైన ఎంపీ మాధవికి సమన్వయకర్తగా నియమిస్తే తమ పదవులకు రాజీనామా చేస్తామని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బి సింహాచల, సిహెచ్ కృష్ణారావు, మండల అధ్యక్షుడు మల్లేష్ ,హెచ్చరించారు గురువారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో చాలామంది టికెట్ లు ప్రయత్నాలు సాగిస్తున్నారు అటువంటి వారికి కేటాయించకుండా , వేరే నియోజకవర్గం నుంచి ఇక్కడ కేటాయించడం సరికాదన్నారు. ఈ విధమైన చర్యల వల్ల భవిష్యత్తులో పార్టీ నష్టపోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని పునరాలోచించి స్థానిక నియోజకవర్గంలోని వారికి సమన్వయకర్తగా నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, ఎంపిటిసిలు ,సర్పంచ్ లు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

